క్లుప్తంగా

నేడు జొన్న కొనుగోళ్లు నిలిపివేత

తాంసి: మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డులో చేపడుతున్న జొన్నల కొనుగోళ్లు నేడు నిలిపివేస్తున్నట్లు సొసైటీ సీఈవో కేశవ్ తెలిపారు. మార్కెట్‌యార్డులో విక్రయానికి రైతులు తీసుకొచ్చిన జొన్నల నిల్వలు పేరుకు పోయినందున నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరూ జొన్నలు తీసుకురావద్దని కోరారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

బోథ్: బోథ్ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రమేశ్, అధ్యక్షుడిగా సిల్కూరి భోజన్న, ఉపాధ్యక్షుడిగా సోమన్‌పెల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా సిల్కూరి సతీష్, సంయుక్త కార్యదర్శిగా సిల్కూరి రమణ, కోశాధికారిగా లోస్రం నరేశ్‌ను ఎన్నుకున్నారు.

'మతోన్మాద బీజేపీని ఓడించాలి'



మాట్లాడుతున్న గొడిసెల కార్తీక్

ఎదులాపురం: మతోన్మాద బీజేపీని ఓడించి, దేశ యువత భవిష్యత్, భారత రాజ్యాంగాన్ని కాపాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని గద్దెనెక్కిన మోదీ పదేళ్లు గడుస్తున్నా.. ఉద్యోగాలు కల్పించలేదన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు లేకుండా చేయాలని కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. దేశ అభివృద్ధి, రాజ్యాంగ పరిరక్షణ యువత చేతిలో ఉందన్నారు. ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గం రాజ్‌కుమార్, గేడం టికానంద్, తుమ్రం ఈశ్వర్, కోట్నాక పవన్ పాల్గొన్నారు.

కూలీలు జాగ్రత్తలు పాటించాలి



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో సురేశ్

నార్నూర్: ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు పాటించాలని ఈజీఎస్ ఏపీవో సురేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండాల గ్రామం వద్ద చేపట్టిన కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. కూలీలకు పలు సూచనలు చేశారు. గత రెండు మూడు రోజుల నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు ఉపాధిహామీ పనికి వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీకూలీకి వంద రోజుల పని కల్పించే బాధ్యత టీఏలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ జాదవ్ కైలాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పనుల పరిశీలన

ఖానాపూర్: మండలంలోని దిలావార్‌పూర్, గోసంపల్లె, పాతఎల్లాపూర్, ఒడ్డెవాడ, బావాపూర్(కే), కొత్తపేట్ ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ప్రత్యేకాధికారి బాబారావు, ఎంపీడీవో సునీత పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఇతర పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రమాదేవి, సీఆర్‌పీ వనిత, పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

చెరువు మట్టి.. చేనుకు మేలు

- భూసారం పెరుగుదలకు దోహదం
- చెరువుల్లో పెరగనున్న నీటి నిల్వ
- ఉపాధిహామీ పథకంలో కూలీలకు పని



పంట చేనులో వేసుకున్న చెరువు మట్టి

సిరికొండ: చెరువు మట్టి చేనుకు మేలు చేస్తుంది. సాధారణంగా గతంలో ఎండకాలంలో నీరు ఎండి పోయినప్పుడు చెరువులో నుంచి మట్టిని తీసి, ఆమట్టిని పొలాల్లో వేసుకునే వారు. ఇప్పుడు ఈ పద్ధతిని చాలా తక్కువ మంది రైతులు పాటిస్తున్నారు. రైతులు తమ చేనులో మట్టిని వేసుకుంటే అనేక ప్రయోజనాలున్నాయి. వర్షాలు పడినప్పుడు అనేక పోషక విలువలు కలిగిన సారవంతమైన మట్టి చెరువులోకి వచ్చి చేరుతుంది.

అనేక ప్రయోజనాలు..

- చెరువు మట్టిని చేనులో వేసుకుంటే అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రైతులు పండించే పంటలు అధిక దిగుబడి వస్తాయి.
- చెరువు మట్టిని చేనులో వేయడం ద్వారా ఆమ్ల, క్షార గుణాలతో తటస్థంగా మార్చుకోవచ్చు.
- నేలలోని లవణాల ఘాడత తగ్గుతుంది.
- మట్టితో పాటు సేంద్రియ ఎరువు కలిపి వేసుకుంటే రసాయనిక ఎరువుల వాడకాన్ని కూడా తగ్గించవచ్చు.
- మొక్కలు ఆరోగ్యంగా ఏపుగా పెరుగుతాయి.
- కలుపు, వర్షాభావ పరిస్థితులను కూడా ఎదుర్కొనే శక్తిని నేలకు ఉంటుంది.
- దిగుబడి పెరిగి రైతులకు ఆదాయం వస్తుంది.
- నేల సారవంతంగా మారుతోంది.

పెరగనున్న నీటి నిల్వ

వేసవిలో చెరువుల్లో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ పెరుగుతుంది. ఎక్కువగా నీరు నిలిచే అవకాశం ఉంటుంది. చెరువు మట్టిని పొలాల్లో వేయడం ద్వారా నేల సారవంతం అవుతుంది. చెరువు మట్టిలో ఎక్కువగా ఉండే పోషకాల వల్ల నత్రజని ఎక్కువగా అందుతుంది. అధిక దిగుబడి సాధించవచ్చు.

ఉపాధిహామీ కింద పని చేయించాలి



చెరువు మట్టిని చేనులో వేసుకోవడం ద్వారా మంచి లాభాలు ఉంటాయి. కానీ రైతులు తమ పంట చేనులో మట్టిని సొంతంగా ఖర్చు చేసి వేసుకోలేరు. రైతులకు ఉపాధిహామీ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీసి పంట చేనులో వేయాలి. – బియ్యల మల్లేష్, రైతు

భూసారం పెరుగుతుంది

రైతులు వేసవి కాలంలో చెరువు పూడిక మట్టిని తమ పంట చేనులో వేసుకోవడం ద్వారా వ్యవసాయ చేను భూసారం పెరుగుతుంది. పంట మొక్కలు మంచి ఏపుగా పెరిగి పంట దిగుబడి వస్తుంది. రైతులకు చెరువు మట్టి ఎంతో మేలు చేస్తుంది. – ప్రవీణ్, ఏఈవో సిరికొండ

'మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి'



కండువా కప్పి ఆహ్వానిస్తున్న శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతిఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటువేసి ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపించాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి కోరారు. స్థానిక ప్రజాసేవభవన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలోని 34, 35, 7 వార్డులకు చెందిన పలువురు యువకులు, మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, ఆశమ్మ, ఇందిర, నగేశ్, సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తేనే పల్లెలు అభివృద్ధి

నేరడిగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే పల్లెల అభివృద్ధి చెందుతాయని బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రోల్‌మామడ, ఇస్రుగూడ, బంధం, బుర్కపల్లి, కిష్టాపూర్, శంకరాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సుపరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆడే వసంత్‌రావ్, ప్రఫుల్ చందర్ రెడ్డి, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, కపిల్‌దేవ్, మురళిగౌడ్, తొడసం శంకర్, హీరాసింగ్, గంధం నవీన్, నాయిడి రవి, పాల శంకర్, బొల్లిశెట్టి రాములు, పోతరెడ్డి పాల్గొన్నారు.

తాంసి: మండలంలోని అంబుగాం, గిరిగాం, వామన్‌నగర్ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓటువేసి గెలిపించాలని కోరారు. ఎంపీగా ఆత్రం సుగుణను గెలిపిస్తే అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొడాల సంతోష్, నారాయణ, రామన్నయాదవ్, చిన్న రాం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇచ్చోడ మాజీ జేఏసీ కన్వీనర్ బద్దం పురుషోత్తం రెడ్డి, అడేగామ(కె) మాజీ ఎంపీటీసీ గంగయ్యలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమూద్ ఖాన్, ప్రఫుల్‌చందర్ రెడ్డి, క్లెం నారాయణరెడ్డి, కొత్తురి లక్ష్మణ్, ముస్తాఫా అబ్దుల్ అజీమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఆడే గజేందర్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమని, ఆ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మావల మండలంలోని బట్టిసావర్‌గాం పరిధిలోని దుబ్బగూడలో ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ మెనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహీమ్ ఖాన్, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ప్రభాకర్, సాంటెన్న, స్వామి పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఆదిలాబాద్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్ కోరారు. శుక్రవారం అడేగామ(కె) శివారులో ఉపాధిపనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాన్ని అమలు చేసిందన్నారు.

బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన

బోథ్: బీజేపీతోనే దేశంలో సుస్థిరపాలన ఉంటుందని దక్షిణ రైల్వే బోర్డు సభ్యులు జీవీ రమణ, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్‌లు అన్నారు. శుక్రవారం సొనాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరు రవీందర్, పిడుగు అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకటేశ్ అన్నారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తాంసి: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ రాజు కోరారు. మండలంలోని పొన్నారి, హస్నాపూర్ గ్రామాల్లో శుక్రవారం బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ.. గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ప్రవీణ్, కేమ సదానంద్, సుభాష్, నారాయణ, పోచ్చన్న పాల్గొన్నారు.

నేరడిగొండ: కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని మాధాపూర్, వెంకటాపూర్, కుంటాల(బి), కుంటాల(కె) గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో రాములు, పరుశురాం, నారాయణ, వెంకటేశ్, భీంరావ్, శంకర్, మహేందర్ రెడ్డి, ఆడెపు నరేందర్, రమణ, క్రిష్ణ, ఉత్తం, రాజేశ్వర్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు ఖాయం

ఇచ్చోడ: ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి అయ్యనగారి భూమయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో బీజేపీకి సానుకుల పవనాలు విస్తున్నాయన్నారు. మళ్లీ మూడోసారి మోదీని ప్రధాన మంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ, గుమ్మడి భీంరెడ్డి, అంబేకర్ పాండురంగ్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

మోదీని ప్రధానిగా గెలిపించాలి

జైనథ్: అందరికీ ఉచిత టీకాలు అందించి, దేశాన్ని కరోనా మహమ్మారి నుంచి రక్షించిన భారత ప్రధాని నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిగా గెలిపించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు బీజేపీలో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్కం రాందాస్, భోయర్ విజయ్, చిల్కూరి జ్యోతి రెడ్డి, అశోక్ రెడ్డి, రఘుపతి, దేవన్న, ప్రతాప్, రమేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపండి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ



మాట్లాడుతున్న ఆత్రం సుగుణ

సిరికొండ: ఆదిలాబాద్ అభివృద్ధి కోసం ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఆడబిడ్డకు ఒక్కసారి అవకాశం కల్పించాలన్నారు. గత బీజేపీ పాలనలో ఎక్కడి అభివృద్ధి అక్కడే ఉందన్నారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్, ఇమామ్, మాధవ్ పటేల్, సదానందం, రంజాన్ పాల్గొన్నారు.

'మాయమాటలకు మోసపోవద్దు'

- బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్



కరపత్రాలు అందజేస్తున్న గోడం నగేశ్

నేరడిగొండ: కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరేపల్లి, లింగట్ల, బండగూడ గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, కాంగ్రెస్‌కు ఓటేస్తే వృథా అవుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ ముస్తాపురే, సబ్లే సంతోష్ సింగ్, తిత్రే నారాయణ్ సింగ్, గాదె శంకర్, మహేందర్ రెడ్డి, ఏరు రాజేశ్వర్, జాదవ్ పరుశురాం, చొక్కపెల్లి రాములు పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సుదర్శన్

ఎదులాపురం: లోక్‌సభ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే ఆదిలాబాద్ పార్లమెంట్‌ను అభివృద్ధి చేసి చూపుతానని అన్న వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చవాన్ సుదర్శన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. ఇప్పటికీ అనేక గ్రామాలకు రోడ్డు సౌకర్యం, కనీసం తాగునీటి సౌకర్యం లేదన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో స్థానికంగా సీసీఐ ఫ్యాక్టరీ, స్పిన్నింగ్‌మిల్ మూతపడ్డాయన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదిలాబాద్ పార్లమెంట్‌ను అభివృద్ధి చేస్తానని ఆదరించి గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్: మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ తుల శ్రీనివాస్ పిప్పల్‌ధరి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును ఎంపీగా గెలిపించాలని కోరారు. ఉపాధిహామీ కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఆత్మచైర్మన్ సుభాష్, సురేందర్‌ల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి ఎల్క రాజు, సోలంకి సత్యనారాయణ, రమణ గౌడ్, మేడిచెల్మ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెడుతుందని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని బోరిగామ, కామగిరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు పాండరంగ్, మహేందర్‌రెడ్డి, మతీన్, దినేష్, మైసన్ చావుస్, గోనే లక్ష్మి పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని కుమారి, కుప్టి, తర్నం, లఖంపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, శివారెడ్డి, రవీందర్ రెడ్డి, సురేందర్, పండరి, శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, విశాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వైపే ప్రజల మొగ్గు

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో జనం విసుగెత్తిపోయారని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిన బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని యాపల్‌గూడలో ముఖ్య కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గులాబీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, నాయకులు సెవ్వ జగదీష్, జోగు మహేందర్, కుమ్ర రాజు, జిట్ట రమేశ్, గంగయ్య, పరమేశ్వర్, కనక రమణ, సానేరావ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్రం సక్కును గెలిపించాలి

తాంసి: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట రమణ, అశోక్, మహేందర్, రజనీకాంత్ రెడ్డి, ఉత్తం, కృష్ణ, గంగారం, కళ్యాణ్, రాములు, రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

పార్కింగ్‌కు స్థలం కేటాయించాలి



సీఐని సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలో పార్కింగ్ కోసం స్థలం కేటాయించేలా చూడాలని ఆదిలాబాద్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి కోరారు. ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. టూరిస్ట్ ట్రావెల్స్ యజమాని ప్రతీ మూడు నెలలకు రూ.50వేల నుంచి రూ.60వేల చొప్పున, అలాగే డైలీ సర్వీస్ కోసం రూ.లక్షకు పైగా ప్రభుత్వానికి పన్ను కట్టడం జరుగుతుందన్నారు. ఒక ట్రావెల్ యజమాని ఏడాదికి రూ.10లక్షల నుంచి రూ.12 లక్షలు ట్యాక్స్ చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఐ మాట్లాడుతూ ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మహ్మద్ సాదక్ అలీ, ఉరాడే సుభాష్, బారడ్ రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.



ఓటు వేస్తున్న వృద్ధురాలు

ఓటుహక్కు వినియోగించుకున్న వృద్ధులు

ఇచ్చోడ: హోం పోలింగ్ ద్వారా శుక్రవారం తలమద్రి గ్రామంలో 151 పోలింగ్ కేంద్రంలో వయోవృద్ధుడు తన ఓటుహక్కు వినియోగించుకున్నాడు. మొదటిసారిగా ఎన్నికల కమిషన్ వయోవృద్ధులకు, దివ్యాంగులకు హోం పోలింగ్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించింది. దీంతో మొదటి రోజు ఎన్నికల అధికారులు జాబితాలో పేర్లు ఉన్న వారి ఇంటికి వెళ్లి హోం పోలింగ్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. మండలంలో 45 మంది వయోవృద్ధులు, దివ్యాంగులు హోం పోలింగ్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తహసీల్దార్ తుకారాం తెలిపారు. ఈ పోలింగ్ మరో మూడు రోజుల వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.

తాంసి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దివ్యాంగులు, వృద్ధులు ఇంటి నుంచే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించారు. కాగా ఇప్పటికే బీఎల్‌వోల ద్వారా ఇంటి నుంచి ఓటు వేసే వారిని ఎన్నికల అధికారులు గుర్తించారు. తాంసి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో గుర్తించిన వారి ఇంటికి వెళ్లి ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయించారు. మండలంలోని పొన్నారి, హస్నాపూర్ గ్రామాల్లో ఎన్నికల రూట్ ఆఫీసర్ స్థానిక బీఎల్‌వోల సహకారంతో వారి ఇంటికి వెళ్లి వివరాలను నమోదు చేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేయించారు. రూట్ అధికారి నారాయణ, బీఎల్‌వోలు అశోక్, దేవమ్మ పాల్గొన్నారు.



ఓటుహక్కు వినియోగించుకుంటున్న వృద్ధుడు